

# తెహెల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం









# తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు

తమిళనాడు, బంగాల్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడులో ముగిసిన ఎన్నికల ప్రచారం తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.






## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అమిత్ షా హామీ
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి



బంగాల్‌లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్ నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్ భారత్‌లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్‌ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సల్‌తోని, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది. మేము ఈ ఇనుప నగరాన్ని దాని పూర్వ వైభవానికి తీసుకువస్తాము. అక్రమ మైనింగ్‌ను అరికడతాం. ఈ

మిగతా 2లో

## జీవన్ రెడ్డికి 14 సార్లు బీ-ఫామ్ ఇచ్చింది కాంగ్రెసే..

2లో



- కేసీఆర్ పిల్లి శాపనార్థాలకు భయపడం: మంత్రి పొన్నం
- ఎవరి దయాదాక్షిణ్యాలతోనో తాము అధికారంలోకి రాలేదన్న పొన్నం
- కాంగ్రెస్‌లో దశాబ్దాల పాటు ఉండి అవమానం జరిగిందని చెబుతున్నారంటూ జీవర్ రెడ్డిపై ఫైర్
- బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం వల్లే కొన్ని పథకాలు ఆలస్యమయ్యాయని వ్యాఖ్య
- ఆ విషయంలో చొరవ తీసుకోండి' : ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి పొన్నం లేఖ
- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ మంత్రి లేఖ

## మావోయిస్టుల్లా బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుంది: రఘునందన్ రావు



2లో

- జగిత్యాల నుంచి జైత్రయాత్ర ప్రారంభమన్న బీఆర్ఎస్‌కు బీజేపీ ఎంపీ కౌంటర్
- కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని కవిత చెప్పారన్న రఘునందన్ రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణీల వంటిదని చురక

## ప్రధాని మోదీని ఒక 'ఉగ్రవాది'గా అభివర్ణించిన మల్లికార్జున ఖర్గే- ఆపై వివరణ ఏమిచ్చారంటే?

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

2లో



## ప్రధాని మోదీని ఒక 'ఉగ్రవాది'గా అభివర్ణించిన మల్లికార్జున ఖర్గే- ఆపై వివరణ ఏమిచ్చారంటే?

- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న

2లో





2లో

## నరేంద్ర మోదీపై ఖర్గే 'ఉగ్రవాది' వ్యాఖ్య... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ దేశాన్ని రక్తమోడేలా చేసిందని ఆగ్రహం
- మోదీ హయాంలో ఉగ్రవాదుల పట్ల సానుకూల విధానం అంతమైందన్న బండి సంజయ్
- మన సైన్యాన్ని ఆధారాలు అడిగిన పార్టీ కాంగ్రెస్ అని ఆగ్రహం

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా... కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

- 27న తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా భేటీ
- భవిష్యత్ పోరాటాలకు శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్న గులాబీ బాస్



2లో



2లో

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?.. 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా? : కేసీఆర్ సభపై కవిత సెటైర్లు

- 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య
- జీవన్ రెడ్డి చేరికపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన కవిత
- ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటన

## 9.వ షెడ్యూల్70% రిజర్వేషన్లు పెట్టాలి

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్



**వరంగల్ తెహెల్కా న్యూస్** బీసీ 42% రిజర్వేషన్ను N. D. A. U. P. A వెంటనే అమలు చేయాలి తమిళనాడులో69% అమలు జరిగింది ప్రస్తుతం బీసీ. 42% . . S.C 18% S.T. 10%=70% 9వ షెడ్యూలో 70% రిజర్వేషన్ లో పెట్టాలి అప్పుడే రాష్ట్రపతి ఆమోదం అవుతుంది ఎన్డీఏ యూపీఏలు సహకరించాలి పార్లమెంట్ రాజ్యసభలో బిల్లు పెట్టాలి కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ చేసిన ప్రకారం గుణగణగా చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ఈ విధంగా 56% బిసి 17 శాతం ఎస్సి 10 శాతం ఎస్టీ వసీలు 10 శాతం బీసీ మొట్టమొదట కమిషన్ 1953 వేసినప్పుడు ఒక జాతీయ పార్టీ వ్యతిరేకించింది మండల కమిషన్ 1979లో ఆధారంగా ఓ బి సి అమలు చేశారు 1990లో మండల కమిషన్ సిఫారస్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్లకు 27% రిజర్వేషన్లను ఇచ్చారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి 1992లో ఇంద్ర స్వాహి 50% రిజర్వేషన్ దాటదని తీర్పు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కుల ఘన ప్రకారం 56% బీసీలకు 17% ఎస్సీలకు 10% ఎస్టిలకు 10 శాతం ఓసీలు రిపోర్టు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజనాల అన్నారు.....

# తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

**డీఎంకే- ఎన్డీయే కూటమి అమీతుమీ**

రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తెల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' కూడా తన సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార ణవీఖ పార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్ బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్-తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు సౌత్) సహా ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్.మురుగన్, తమిళసై సౌందరరాజన్ బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని ుంఖ మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, విజయ్ పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు.

**బంగాల్ తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం**

బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగులకోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**2.5 లక్షల మంది సాయుధ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు**

మరోవైపు ఎన్నికలు సజావుగా సాగేందుకు సుమారు 2.5 లక్షల మంది సాయుధ సిబ్బందిని ఎన్నికల సంఘం మోహరించింది. 8 వేల కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో ఎస్ఐఆర్ అంశం రాజకీయంగా తీవ్ర వివాదస్పదమైంది. ఒక్క ముర్షిదాబాద్‌లోనే 7.4 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం రాజకీయ దుమారం రేపింది. బంగాల్‌లో మిగిలిన 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

**భవానీపూర్‌పైనే అందరి దృష్టి**

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ- బీజేపీ మధ్య నెలకొంది. ముఖ్యంగా భవానీపూర్ నియోజకవర్గంపైనే అందరి దృష్టి నెలకొంది. బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**మమతా - సువేందు మధ్య హోరాహోరీ పోరు**

బంగాల్ మొదటి దశలోని కీలక అభ్యర్థుల్లో బీజేపీ, టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. ముఖ్యంగా కూచ్ బెహార్, డార్జిలింగ్, సిలిగుడి, అసన్‌సోల్, బెర్హంపూర్, కోల్‌కతా వంటి ప్రాంతాల్లోని అత్యంత కీలకమైన స్థానాలలో వీరు బరిలో ఉన్నారు. ముఖ్యంగా బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. తొలి విడతలో బీజేపీ నుంచి దిలీప్ ఘోష్, స్వపన్ దాస్‌గుప్తా అటు టీఎంసీ నుంచి జగదీష్ చంద్ర బసునియా, సూర్యకాంత డోలుయ్, సత్యజిత్ బర్మన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం 284 మంది అభ్యర్థులను ప్రకటించగా తొలి విడతలో అధీర్ రంజన్ చౌదరి, మౌసమ్ నూర్, మాధవ్ రాయ్ వంటి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**48 గంటల ముందే అంతా బంద్**

పోలింగ్‌కు 48 గంటల ముందుగానే అన్ని బహిరంగ సభలు, ఎన్నికల సంబంధిత కార్యక్రమాలు, ప్రచారం తప్పనిసరిగా నిలిపివేయాలని ఎన్నికల సంఘం 'నమూనా ప్రవర్తనా నియమావళి' (మోడల్ కోడ్ కండక్ట్) నిర్దేశిస్తోంది. 'ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951'లోని సెక్షన్ 126 (1)(ఎ) ప్రకారం ఏదైనా పోలింగ్ ప్రాంతంలో ఎన్నికల పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయం వరకు ఉండే 48 గంటల్లో ఆ ప్రాంతంలో ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు నిషేధిస్తారు. అంతేకాకుండా, 'ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951'లోని సెక్షన్ 126ఊ ప్రకారం ఏప్రిల్ 9 ఉదయం 7 గంటల (అసోం, కేరళ, పుదుచ్చేరిలో పోలింగ్ ప్రారంభమైన సమయం) నుంచి ఏప్రిల్ 29 సాయంత్రం 6:30 గంటల (బంగాల్‌లో చివరి దశ పోలింగ్ ముగిసే సమయం) మధ్య కాలంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించడం నిషేధించామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు : అమిత్ షా

ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టించే స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై సమర్థవంతమైన నిషేధాలు విధిస్తాం. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. అర్హులైన అభ్యర్థుల నుంచి ఉద్యోగాలను దొంగిలించి, అనర్హులకు అమ్ముతున్నారు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే బంగాల్‌లో ప్రతి సంవత్సరం లక్ష మంది యువతకు మెరిట్ ఆధారిత ఉపాధి కల్పిస్తామని బీజేపీ హామీ ఇస్తోంది."

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం**

బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఖజజని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్‌లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు.

టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. "ఇక్కడ (బంగాల్) బీజేపీ సర్కార్‌ను ఏర్పాటు చేయండి. మేము యునిఫాం సివిల్ కోడ్ యూసీసీని తీసుకొస్తామని చెప్పడానికి ఈరోజు నేను ఇక్కడికి వచ్చాను.

ఇక్కడ చాలా మంది యువకులు ఉన్నారు. కొందరు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. కొందరు ఒక పెళ్లి మాత్రమే చేసుకుంటున్నారు. ఇది సరైనదేనా? సోదరీమణులరా చెప్పండి.

ఎవరైనా నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాలా? ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడు బంగాల్‌లో ఎవరూ నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు. ఎవరు చేస్తున్నారో మీకు తెలుసు కదా? నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుంది."

**'భవిష్యత్తులో మేనల్లుడిని సీఎం చేయడమే దీదీ ఏకైక లక్ష్యం'**

మమతా బెనర్జీ జీవితంలో ఏకైక లక్ష్యం తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని భవిష్యత్తులో బంగాల్ ముఖ్యమంత్రిని చేయడమేనని అమిత్ షా ఆరోపించారు. అయితే, తన మేనల్లుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న 'దీదీ' కలలు ఎప్పటికీ నెరవేరవని ఎద్దేవా చేశారు. బంగాల్‌లోని పేదల కోసం ప్రస్తుతం అమలవుతున్న ఏ ప్రజా సంక్షేమ పథకాన్ని కూడా బీజేపీ రద్దు చేయదని హామీ ఇచ్చారు. వాస్తవానికి, తాము ఇంకా అదనపు పథకాలను కూడా ప్రారంభిస్తామని అన్నారు. సందేశ్‌ఖాలీతో పాటు, ఆర్.జి. కర్ ఆసుపత్రి, సౌత్ కలకత్తా లా కళాశాల దుర్గాపూర్‌లోని వైద్య కళాశాల ప్రాంగణాల్లో జరిగిన నేరాలను ప్రస్తావించారు. మహిళలకు భద్రతను కల్పించడంలో విఫలమయ్యారంటూ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఒక మహిళగా ఉండి, రాత్రి 7 గంటల తర్వాత మహిళలు తమ ఇళ్లకే పరిమితం కావాలని చెప్పినందుకు దీదీ సిగ్గుపడాలని అన్నారు. అర్ధరాత్రి తర్వాత కూడా మహిళలు వీధుల్లో సంచరించినా, వారికి భద్రతను, రక్షణను తాము కచ్చితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తాం**

అంతకుముందు బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గూర్ఖాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని బీజేపీ తప్ప మరే ఇతర పార్టీ కూడా కనుగొనలేదని పేర్కొన్నారు. గూర్ఖా సమాజం పట్ల తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. గూర్ఖాలాండ్ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గూర్ఖాల డిమాండ్లను పరిష్కరించేందుకు బీజేపీ ఒక పరిష్కారాన్ని తీసుకువస్తుందని చెప్పారు. డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో అమిత్ షా ఈ మేరకు ప్రసంగించారు.

# జీవన్ రెడ్డికి 14 సార్లు బీ-ఫామ్ ఇచ్చింది కాంగ్రెసే..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పైనా, బీఆర్ఎస్ పార్టీలో నిన్న చేరిన జీవన్ రెడ్డిపైనా మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలే కానీ, విమర్శలకు మాత్రమే పరిమితం కాకూడదని అన్నారు. ఎవరి దయాదాక్షిణ్యాలతోనో తాము అధికారంలోకి రాలేదని, ప్రజలు ఎన్నుకుంటేనే వచ్చామని పొన్నం స్పష్టం చేశారు. ప్రభుత్వం కూలిపోతుందంటూ కేసీఆర్ పెడుతున్న 'పిల్లి శాపనార్థాలకు' భయపడేది లేదని, మరో 10 ఏళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెసే అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఏకంగా 14 సార్లు బీ-ఫామ్ ఇచ్చి గౌరవించిందని, మరి ఆయన పార్టీకి తిరిగి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్‌లో దశాబ్దాలుగా ఉండి ఇప్పుడు అవమానం జరిగిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కేసీఆర్ సభ పెట్టారు కాబట్టే తాము రైతు భరోసా నిధులు విడుదల చేశామన్న వాదనను పొన్నం కొట్టిపారేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసం వల్లే కొన్ని పథకాలు ఆలస్యమయ్యాయని, అయినా తమ ప్రభుత్వం ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు.మరోవైపు రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెను విరమించాలని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కూడా ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లోక్‌సభలో డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో భాగంగా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపిన విషయం తెలిసిందే. తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.

**అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాలి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనపై ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చొరవ తీసుకోవాలని చంద్రబాబు నాయుడుకు పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. తేజస్వీ సూర్య భారత్-పాకిస్థాన్‌తో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించేందుకు లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు.

విభజన జరిగి పదేళ్లు గడిచినప్పటికీ పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేయడం రెండు రాష్ట్రాలకు మంచిది కాదని పొన్నం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రజల మధ్య విద్వేషాలు రగిలించేలా ఉన్నాయని అన్నారు. అసందర్భ వ్యాఖ్యలు తెలుగు వారి మధ్య వైషమ్యాలు రగిలిస్తాయని లేఖలో వివరించారు. ఎన్డీఏ కూటమి సీనియర్ నేతగా చంద్రబాబు నాయుడు దీనిపై చొరవ తీసుకుని, మరే ఎంపీ రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు.

**తెలుగువారి మధ్య ద్వేషాలు రగిలిస్తాయి :** కొన్ని విషయాలు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం ఎంతో అవసరమని భావించి తెలంగాణ ఉద్యమకారుడిగా, మాజీ పార్లమెంట్ సభ్యుడిగా లేఖ రాస్తున్నట్లు పొన్నం పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పూర్తిగా రాజ్యాంగబద్ధం, పార్లమెంట్ ఆమోదంతో జరిగిన ప్రక్రియ అని, దానిపై వివాదాస్పద వ్యాఖ్యలు తెలుగు వారి మధ్య ద్వేషాలు రగిలిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన భారత్-పాకిస్థాన్ పోలిక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**ప్రజలు అన్నదమ్ముల్లా ఉంటున్నారు :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ భావోద్వేగాలను దెబ్బతీశాయని మంత్రి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విభజన వ్యాఖ్యలే ఈ వివాదాలకు మూలమని ఆరోపించారు. విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేసే నేతలను కట్టడి చేయాలని చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రజలు అన్నదమ్ముల్లా ఉంటున్నారని వెల్లడించారు. రెండు రాష్ట్రాలు పోటీగా అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజనపై వివాదాస్పదంగా మాట్లాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం, అనవసరంగా ద్వేషాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదని హితవు పలికారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.

**గతంలో తీవ్రంగా స్పందించిన పొన్నం ప్రభాకర్ :** తెలంగాణపై బీజేపీ నిరంతరం విషపూరిత వ్యాఖ్యలు చేస్తోందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి పొన్నం వెంటనే ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో తెలంగాణను అగౌరవపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి సైతం తేజస్వీ వ్యాఖ్యలను ఖండించారు.


**కేంద్రమంత్రి క్షమాపణలు :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఎంపీ తేజస్వి సూర్య అలా మాట్లాడాసింది కాదని, తేజస్వి సూర్య ఫ్లోలో అలా మాట్లాడారని కేంద్ర కార్మిక సహాయ శాఖ మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. తేజస్వి సూర్య వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి శోభా క్షమాపణలు చెప్పారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా... కేసీఆర్ మరో కీలక సమావేశం ఏర్పాటు

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా, పార్టీ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యున్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ జరగనుంది. పార్టీ సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కేసీఆర్ ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని రీ-ఆర్గనైజ్ చేసే దిశగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లను ఆహ్వానించారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, భవిష్యత్ పోరాటాల కోసం శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఒక భారీ యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశం ఉంది.

## కేంద్ర నిధులపై చర్చకు సిద్ధమా?: రేవంత్, కేసీఆర్‌లకు రాంచందర్ రావు సవాల్

- తెలంగాణకు గత పదేళ్లలో కేంద్రం రూ. 12 లక్షల కోట్లు ఇచ్చిందన్న రాంచందర్ రావు
- రేవంత్, కేసీఆర్ ఎక్కడకు వచ్చినా చర్చకు తాను సిద్ధమని వ్యాఖ్య
- హరీశ్ రావు తమతో ఎలాంటి రాయబారాలు నడపడం లేదని స్పష్టీకరణ



తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందించిన నిధుల విషయంలో తాము చర్చకు ఎప్పుడూ సిద్ధమేనని రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు. గత పదేళ్లలో కేంద్రం తెలంగాణకు రూ. 12 లక్షల కోట్లు ఇచ్చిందని, కేవలం గత రెండేళ్లలోనే రూ. 1.5 లక్షల కోట్లు కేటాయించిందని గణాంకాలతో వివరించారు. కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమని, వారు ఎప్పుడు సిద్ధమో చెబితే తాను వస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఢిల్లీకి వచ్చింది కేవలం కాళేశ్వరం కేసులో చట్టపరమైన సలహాల కోసమేనని, ఆయన తమతో ఎలాంటి రాయబారాలు నడపడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం మీద సీబీఐ విచారణ కోరాల్సింది పోయి, కేవలం నాణ్యత లేని బ్యారేజీల మీద మాత్రమే విచారణ కోరడం రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎండగట్టారు.

లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కేవలం బీజేపీ ఎదుగుదలను అడ్డుకోవడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని, గత పదేళ్లుగా బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మావోయిస్టుల్లా బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుంది: రఘునందన్ రావు

గతంలో జగిత్యాల నుంచి జైత్రయాత్ర చేసిన నక్సలైట్లు ఆపై మావోయిస్టులుగా మారి కనుమరగయ్యారని, అలాగే బీఆర్ఎస్ కూడా కనుమరుగవుతుందని తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌గా మారిన ఆ పార్టీ అదృశ్యం కావడం ఖాయమని అన్నారు. జగిత్యాల నుంచే తమ జైత్రయాత్ర ప్రారంభం కాబోతుందన్న బీఆర్ఎస్ అధినేత వ్యాఖ్యలకు రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని స్వయంగా ఆయన కూతురు కవిత చెప్పారని ఆయన గుర్తు చేశారు. కవితను అప్రూవర్‌గా మార్చి నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తిట్లను మానుకుని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. నిన్న జరిగిన బహిరంగ సభలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడి మాటలే మాట్లాడారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణిల వంటిదని అన్నారు. వారు పైకి వేరుగా కనిపిస్తున్నప్పటికీ, రెండు పార్టీలు ఒకటేనని విమర్శించారు. అందుకే కేసీఆర్, రేవంత్ రెడ్డిలు ఒకరినొకరు కాపాడుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణకు వస్తే బీఆర్ఎస్ వాళ్లు ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చి ఆయన వార్తలు రాకుండా కుట్ర చేశారని ఆరోపించారు. ఇప్పుడు అదే రీతిలో పేపర్లో చెరి సగం వార్తలు రావాలని ఇద్దరూ డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కంపెనీ మేనేజ్ చేస్తోందని ఆరోపించారు. ఈ కంపెనీకే మూసీ పనులను కూడా అప్పగిస్తున్నారని అన్నారు. కేసీఆర్ చేసిన లక్ష కోట్ల అవినీతిని కక్కిస్తామని రాహుల్ గాంధీ చేత చెప్పించిన రేవంత్ రెడ్డి ఆ దిశగా ఏమీచేయడంలేదని అన్నారు.

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ: జీవన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు.

జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను.. కానీ!: హరీశ్ రావు

తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు.

కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

**రేపు ఓటుకు నోటు కేసు విచారణ**

రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరపున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

## నరేంద్ర మోదీపై ఖర్గే 'ఉగ్రవాది' వ్యాఖ్య... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఉద్దేశించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన 'ఉగ్రవాది' వ్యాఖ్యలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. ఉగ్రవాదుల కోసం కన్నీరు కార్చి మన సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి భాష అలవాటైందని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దశాబ్దాల పాటు ఉగ్రవాదంతో దేశం రక్తమోడేలా కాంగ్రెస్ చేసిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ హయాంలో ఉగ్రవాదుల పట్ల సానుకూల విధానం అంతమైందని, దీంతో కాంగ్రెస్ పార్టీ నిరాశలో ఉందని విమర్శించారు. 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ వంటి సందర్భాలలో కాంగ్రెస్ పదేపదే శత్రువుల కథనాలను ప్రచారం చేసిందని మండిపడ్డారు.

మన సైన్యాన్ని ఆధారాలు అడిగిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. బీజేపీ సేవా రాజకీయాలను నమ్ముతుందని, దుర్భాషలను లేదా నిరాశను కాదని బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీని టెర్రరిస్ట్ అని పేర్కొనడం సరికాదని, ఈ తీరు ఓటమిని అంగీకరించలేని నైరాశ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ దాడికి మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్య ఆత్మదాడికి పాల్పడుతోందని అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మండలంలోని వడపర్తి,హన్మాపురం గ్రామాలతో పాటు హుస్సేనాబాద్,బస్వాపూ ర్,చందుపట్ల,వీరవెల్లి గ్రామాల్లో ఐకేపీ,రాజూ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ... రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని తెలిపారు. పంజాబ్,హర్యానా రాష్ట్రాల కంటే ఎక్కువస్థాయిలో ధాన్యం తెలంగా ణలో ఉత్పత్తి అవుతున్నదని,ఇది రాష్ట్ర రైతుల కష్టానికి నిదర్శనమ ని పేర్కొన్నారు.రైతులు తమ పండించిన ధాన్యా న్ని మధ్యవర్తుల వద్ద కాకుండా నే రుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కు తీసుకువచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదే శించారు.అనంతరం వడపర్తి గ్రామంలోని ఐకేపీ ఆవరణలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో,మార్కెట్ డైరెక్ట ర్లు, చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధు లు,అధికారులు,రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మే డేను విజయవంతం చేయాలి.

## మే డే స్ఫూర్తితో 4లేబర్ కోడ్ల రద్దు కై కార్మికుల ఉద్యమించాలి.జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.




**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వ హించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏఐటీ యూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం గోరేటి రాములు అధ్యక్షతన జరి గింది.ఈ సమావేశానికి సిపిఐజిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసు కువచ్చిన 4 లేబర్ కోడ్లపై దేశవ్యా ప్తంగాకార్మికులు,శ్రామికులు, ఉద్యో గులు ఐక్యంగా పోరాటాలకు సి ద్ధం కావాలని అయన పిలుపుని చ్చారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి న 4 లేబర్ కోడ్‌లు కార్మికులపై ప్ర త్యక్ష దాడిగా మారాయని, దశా బ్దాలుగా సాధించిన కార్మిక హక్కు లను కుదించే కుట్రగా అభివర్ణిం చారు.ఈ కోడ్‌ల అమలు వల్ల ఉద్యోగ భద్రత, కనీస వేతనం, సా మాజిక భద్రత,పనిస్థల రక్షణఅన్నీ ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మేడే పో రాట ఉద్యమ స్ఫూర్తితో 4లేబర్ కోడ్లు రద్దుఅయ్యేవరకు ఉద్యమిం చాలని,మే 1న జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో వాడవాడ నా మేడేను ఘనంగా నిర్వహించా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ జిల్లా ప్రధాన కా ర్యదర్శి ఎండి ఇమ్రాన్,ఉపాధ్యక్షు లు పిల్లి శంకర్,సహాయ కార్యదర్శి గోపగాని రాజు కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు నాయకులు జంగ నరసయ్య,ముంతాజ్ బేగం, బాగుల వసంత,కళ్లెం సిద్దులు,రవి సైదులు,రాజు,కృష్ణ, నరసింహ,జగ న్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు శిక్షణ కార్యక్రమం...... పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి గణేష్



**మంత్రాలయం తెహెల్కాన్యూస్ :-- మంత్రాలయం** మండలంలోని చెట్నీహళ్లి గ్రామంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా, ఈ సంవత్సరము ఎలినో ప్రభావం వలన రైతులు ముందస్తు జాగ్రత్త గా పొలాల్లో హాఫ్ మూన్ మోడల్, మరియు ఫ్రీ మాన్ సూన్ డ్రై షోయింగ్ (పి ఎం డి ఎస్) ప్రధాన పంటకు ముందు 25 నుంచి 30 రకాల పంట విత్తనాలు (నవధాన్యాలు) పప్పు జాతి, నూనె జాతి, సుగంధ ద్రవ్యాల జాతి, పచ్చి రొట్ట,గడ్డ జాతి, తీగజాతి, ఏకాదల, ద్విదాల విత్తనాలు, అలాగే ఇందులో దీర్ఘ కలికా మరియు స్వాల్ప కలికా రకాల ను కలిపి వెదజల్లడం మరియు లైన్ సోయింగ్ వేసి పంటలను పండించడం వలన కలుగు ప్రయోజనాల గురించి మండల వ్యవసాయ ఆధికారి గణేష్ వి ఏ ఏ, వి ఎచ్ ఏ లకు, శిక్షణ ఇవ్వడం జరిగింది.ఆర్టికల్చర్ అధికారిని అపర్ణ పండ్ల తోటలలో 365 రోజులు ఎలాగా అధిక పంటలు వేసి పంట దిగుబడులు పెంచుకునే లాగా రైతులు నష్టపోకుండా ఉండేలాగా శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లా రిసార్చ్ సెంటర్ అధికారిని నాగసరోజ మట్టి శాంపిల్ తీసుకునే పద్దతి గురించి మరియు శాంపిల్ చేపించుకోవడం వళ్ళ రైతుకు కలిగే ఉపయోగం గురించి వివరించారు,
ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లత పత్తి పంట మరియు మిర్చి పంట లో ఏవిదంగా 365 రోజులు రైతు అధిక పంటలు వేసుకొని లాభం పొందావచ్చునో అలాగే మోడల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే వచ్చిన సిబ్బందికి విత్తన గుళికలు (సీడ్ పెలటైజషన్ ) ఏవిదంగా తయారు చేసుకోవాలి అని డెమో చేసి చూపించడం అలా చేసుకోవడం వలన విత్తనాలు పాడవ్వకుండా 6నెలలు నిల్వ ఉంటాయి తక్కువ వర్షపాతం ఉన్న మొలక శాతం ఎక్కువగా వస్తుంది అని శిక్షణ ఇవ్వడం జరిగింది. మనం వచ్చే ఎలినో ప్రభావం వాళ్ళ ముందస్తుగా రైతు పొలాలలో ఏవిదంగా 365 రోజులు పంటలను వేసుకోవచ్చు, అలాగే మోడల్స్ వేసుకొని ఏవిదంగా అధిక రాబడి తీసుకోవచ్చు అని మొదటి రోజు శిక్షణ కార్యక్రమం లో వివరించడం జరిగింది, కార్యక్రమం లో ఏఈఓ తిరుమల రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, డివిజనల్ ఎంటి లత , యూనిట్ ఇంచార్జి పద్మశ్రీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా మేడే పోస్టర్ ఆవిష్కరణ:దత్తు నాయక్.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 141వ మేడే వేడుకలను మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం మరియు పారిశ్రామిక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.ర్యాలీలు,జెండా ఆవిష్కరణలు,సభలు నిర్వహించి కార్మికుల హక్కులపై అవగాహన పెంపొందించాలన్నారు.కార్మికులకు కనీస వేతనం అమలు,8 గంటల పని విధానం,సమాన పనికి సమాన వేతనం, మహిళా కార్మికులకు రక్షణ,స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలు కార్మికుల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. ఈ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయని విమర్శిస్తూ,అవి రద్దు అయ్యేంతవరకు కార్మికులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు బ్రహ్మాచారి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేష్,శ్రీశైలం,యాదయ్య, లింగం,సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద చలి వేం ద్రం ప్రారంభించిన కౌన్సిలర్ తోట కూర విజయలక్ష్మీ.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భువనగిరి పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద స్థానిక కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మీ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఎండాకాలం ప్రజల దాహం తీర్చేం దుకు గుడి వద్ద చలివేంద్రం ప్రారం భించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూర వెంక టేష్ యాదవ్ డొప్ప వెంకటేష్ ము దిరాజ్ మేకల లింగస్వామి యాద వ్ ఎర్రబోయిన అమరేందర్ యాద వ్ తదితరులు పాల్గొన్నారు.

## సెన్సార్ బోర్డ్ సభ్యులుగా నియ మితులైన మెరుగు మధు కు జన సన్మానం.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భువనగిరి పట్టణానికి చెందిన ప్ర ముఖ విద్యావేత్త మెరుగు మధు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేష న్ CBFC హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ సలహామండలిసభ్యు నిగా, సెన్సార్ బోర్డ్ సభ్యులుగా నియమితులయ్యారు.గత 20 ఏళ్లుగా విద్యా రంగంలో విశేష సేవలందిస్తూ,వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది ద్దడంలో కీలక పాత్ర పోషించిన ఆ యనకు ఈ బాధ్యతలు దక్కడం యాదాద్రి భువనగిరి జిల్లాకు గర్వ కారణంగా నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో మెరుగు మధు ని ఘనంగా సత్కరించి అ భినందనలు తెలిపారు. విద్య ద్వా రా సమాజ మార్పు సాధ్యం అనే లక్ష్యంతో పనిచేస్తున్న ఆయనకు ఈ కొత్త బాధ్యతల్లో మరిన్ని విజ యాలు సాధించాలని ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా ట్రస్మా (౧=హీూ) ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా స్కూ ల్‌లో ఘనంగా సన్మానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, జిల్లా అధ్యక్షులు పాలకుల వెంక టేశం, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీ రాములు,తుంగతుర్తి రంగారావు, చంద్రశేఖర్,సి. సురేష్,భాగ్యలక్ష్మి, తోటకూర యాదయ్య,సునీల్, ట్ర స్మా నల్గొండ జిల్లా కార్యవర్గసభ్యు లు పాముల అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ను ప్రారంభించిన కౌన్సిలర్ స్వర్ణలత.




**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**భానుడి ప్రతాపంతో ఎండలు మండిపోతున్నాయి.ఇలాంటి సమ యంలో బాటసారిలకు కార్మికుల కు మరియు సామాన్య ప్రజలకు దాహరిత్యాన్ని తీర్చడంకంటేమరొ కటి సేవలేదు.దాన్ని దృష్టిలో పెట్టు కొని అందరికీ అందుబాటులో బ స్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏ ర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా స్థానిక 19 వార్డ్ కౌన్సిలర్ బండారి స్వర్ణలత యాదగిరిగుట్ట డిపో డిఎం సిహెచ్ మురళీకృష్ణ,సిఐ ప్రణీత్ కుమార్ శ్రీ సత్య సాయి సేవా కమిటీ స భ్యులు, పాల్గొనడం జరిగింది.ఈ చలివేంద్రాన్ని అందరూ విని యోగించుకోవాలని అలాగే నీటిని వృధా చేయకుండా సహకరించా లని కోరుతున్నాము

## ఎమ్మెల్యే సహకారంతో22వ వార్డు లో నూతన కరెంటు లైన్ ఏర్పాటు చేసిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**22వ వార్డు పరిధిలోని న్యూ రామ్ నగర్ లో నూతన నిర్మాణాలు జరి గినందున కరెంటులైను లేక ఇబ్బం దులు పడుతున్నారని గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వగా వెంటనే సంబంధిత అధికారులకు నూతన లైను వేయ వలసిందిగా ఎమ్మెల్యే ఆదేశాలివ్వ డం జరిగింది.ఈరోజు పోకలసుధా కర్ ఇంటి నుండి బ్రహ్మచారి ఇంటి వరకు నూతన కరెంటు స్థంబాలు మరియు లైన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పని పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు సహ దేవ్,బ్రహ్మాచారి,పోకల సుధాకర్, రాజేశ్వరి,వార్డు ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.

# అవసరం ఉన్న చోట ఫ్లై ఓవర్ నిర్మించండి,అవసరం లేని చోట ఫ్లైఓవర్ నిర్మాణం అవసరం లేదు -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 21, తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఓవైసీ నుంచి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వెళ్లే ప్రధాన రహదారిపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ ఇట్టి ప్రభుత్వం టీ.కె.ఆర్.కమాన్ చౌరస్తా నుండి ఓవైసి చౌరస్తా వరకు ఆరు లైన్ల విస్తరణ పేరిట దాదాపు 240 మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది.నూతన ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఎన్నో ఏండ్ల నుండి నివాసం ఉంటున్న మేము ఎక్కడికి పోవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఉన్న వసతులు మా ఏరియాలో 150 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్డు అందుబాటులో ఉందని తెలిపారు.కానీ మళ్ళీ ఇప్పుడు 25 ఫీట్ల మేరకు రోడ్డు విస్తరణ పేరిట మా ఇల్లు కూలగొట్టడం జరుగుతుంది అని తెలపడం ఎంతవరకు సబాబు అని అన్నారు.జీవితాంతం కష్టపడి కట్టుకున్న ఇల్లు కోల్పోవడం వల్ల మేము రోడ్డు మీద పడే పరిస్థితి ఏర్పడింది కావున ఇట్టి నూతన ఫ్లైఓవర్ ప్రతిపాదనలు విరమించుకోవాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ ఉన్న 150 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్డు వల్ల భవిష్యత్తులో దాదాపు మరో 25 సంవత్సరాల వరకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు ఉండవని తెలిపారు.ఇక్కడ ఫ్లైఓవర్ అవసరం లేదని అన్నారు.గతంలో నేను బండ్లగూడ ఆనంద నగర్ చౌరస్తా మరియు హస్తినాపురం చౌరస్తా వద్ద నూతన ఫ్లైఓవర్ మంజూరు చేయాలని కోరడం జరిగింది.అక్కడ



ప్రతినిత్యం ఉదయం మరియు సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఉంటాయని తెలిపారు.కానీ అక్కడ మంజూరు చేయకుండా ఇక్కడ మంజూరు చేయడం హాస్యాస్పదం అని అన్నారు.ఇట్టి నూతన ఫ్లైఓవర్ విషయంలో ప్రభుత్వం దృష్టికి పెద్దఎత్తున తీసుకెళ్లి విరమింపచేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో భారస నాయకులు రాజిరెడ్డి,ముద్ద కళ్యాణ్,చలమల యాదిరెడ్డి,రవి ముదిరాజ్,ప్రభాకర్,కనకేష్,జంగయ్య,చందు,శ్రీనివాస్, రమాదేవి కాలనీవాసులు జగదీశ్,నవరత్నం,నర్సింహా,సురేష్,శ్యామ్,శ్రీనివాస్ సాగర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవం సందర్భంగా మెగా సైకిల్ ర్యాలీ.

**ఎల్.బి.నగర్,సాహెబ్ నగర్, వనస్థలిపురం, ఏప్రిల్ 21,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** ఏప్రిల్ 22 ధరిత్రి దినోత్సవం సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఎన్.బి.వై.ఎన్.వి.ఎస్.వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, జాగృతి ప్రతినిధులు పాల్గొన్న ఈ మెగా ర్యాలీని హయత్ నగర్ మండల విద్యా శాఖాధికారి (ఎం ఈ ఓ ) కె.శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ సైకిల్ ర్యాలీ కేవలం పొల్యూషన్ తగ్గించడమే కాకుండా భూమాత సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఒక్క సారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, చెట్ల పెంపకం, సహజ ఎరువులుతో భూసారం పెంచడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని జాగృతి అభ్యుదయ సంఘం సైకిల్ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు.పలు పర్యావరణ పరిరక్షణ నినాదాల ప్లకార్డులను ప్రదర్శిస్తూ షుమారు 150మంది విద్యార్థులు పాల్గొన్న



మెగా సైకిల్ ర్యాలీ ఎన్.బి.వై.ఎన్.వి.ఎస్.వై,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై రైతు బజార్, గణేష్ టెంపుల్, రెడ్ వాటర్ ట్యాంక్, సచివాలయ నగర్ ప్రాంతాల మీదుగా షుమారు 2 కిలోమీటర్లు కొనసాగింది.సైకిల్ ర్యాలీ ద్వారా యువత ప్రకృతి పరిరక్షణపై బాధ్యతను గుర్తు చేసిందని, అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధ నేపథ్యంలో తలెత్తుతున్న పెట్రోల్, గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రజలు సోలార్ ఎనర్జి, ఎలక్ట్రిక్ వాహనాలు, బయోగ్యాస్ లాంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం పెంచుతాయని వారు పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.దినేష్ మాట్లాడుతూ తమ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో జీరో ప్లాస్టిక్ స్కూల్ గా తీర్చిదిద్ది మిగిలిన పాఠశాలలకు మార్గదర్శకంగా నిలుస్తామన్నారు.ర్యాలీ అనంతరం జాగృతి అభ్యుదయ సంఘం విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేయడమైనది.కార్యక్రమంలో... ఇస్మాయిల్ గురూజి, జాగృతి ప్రతినిధులు శ్రీరంగనాథ్, యాదా రామలింగేశ్వర్రావు, బచ్చనబోయిన యాదయ్య యాదవ్, ఎ.సత్యనారాయణ, నర్సింహులు, కె.వి.రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నాగశేషు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జలపల్లిలో మంచినీటి సంక్షోభం తీవ్రం - వెంటనే చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి జలపల్లి డివిజన్‌లో తీవ్రంగా నెలకొన్న మంచినీటి సమస్యపై మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా జలపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ మరియు వాటర్ వర్క్స్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. “99 రోజుల ప్రగతి పాలన” పేరుతో కార్యక్రమాలు చేపట్టినా, భూస్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదని విమర్శించారు.జలపల్లి ప్రాంతంలో గత నెల రోజులుగా బస్తీల్లో నీటి సమస్య మరింత తీవ్రంగా మారిందని,ప్రజలు ప్రతిరోజూ తమ ఇబ్బందులను ఫోన్ ద్వారా తెలియజేస్తున్నారని తెలిపారు.సరైన సమయానికి నీటి సరఫరా లేకపోవడం,వారానికి ఒక్కసారైనా నీళ్లు రాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గతంలో నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా ఉండేదని, అవసరమైన




పరిమాణంలో నీళ్లు అందించేవారని పేర్కొన్నారు.ప్రస్తుతం అయితే నీటి సరఫరా లేకపోయినా బిల్లులు మాత్రం వస్తుండటం ప్రజలపై అదనపు భారం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రజలు వాటర్ ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.సమ్మర్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.నీటి కొరత ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి సమస్యలను పరిష్కరించాలని,అవసరమైతే నీటి సరఫరా పరిమాణాన్ని పెంచాలని సూచించారు.పాత బోర్లను మరమ్మత్తు చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని,కొత్త మోటార్లు ఏర్పాటు చేసి బస్తీల్లో కనీస నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు.అదేవిధంగా భోజగుట్ట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తుక్కుఉజలపల్లి నీటి లైన్లను విడదీసి సరఫరాను మెరుగుపరచాలని సూచించారు. హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ఉచిత నీటి పథకాన్ని జలపల్లి వంటి పరిసర మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అధికారులు భూస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ సమావేశంలో హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ కిషోర్,కాజా జోహార్ అలీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేశ్వరరావు, మేనేజర్ యాదయ్య, నాగుల శ్రీనివాస్, జలపల్లి డిప్యూటీ కమిషనర్ వెంకటరామ్, డీఈ ఐషా సుల్తానా తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ కూల్చివేతలు,పెండింగ్ పనులపై అధికారులతో సమీక్ష -సబితా ఇంద్రారెడ్డి.

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బడంగ్‌పేట్ పరిధిలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలపై, ముఖ్యంగా ఫుట్‌పాత్‌ల తొలగింపులపై ఎమ్మెల్యే ఆరా తీశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన



ఆదేశాలు ఇచ్చారు.అదేవిధంగా త్రాగునీరు,శానిటేషన్ సమస్యలు,టెండర్లు ఖరారైనప్పటికీ ఇంకా ప్రారంభం కాని అభివృద్ధి పనులు,అలాగే పూర్తికాని పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య,డీఈ,ఏఈ,టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లి రామాలయానికి 10 లక్షల రూపాయల విరాళం అందజేత...

**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 21** కూకట్‌పల్లి ప్రజల సంక్షేమం కోసం అనేక ధార్మిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండే రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరోసారి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. కూకట్‌పల్లి లోని 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ హనుమాన్, గరుడ విగ్రహమూర్తుల ప్రతిష్ఠాపన కార్యక్రమం కొరకు పది లక్షల చెక్కును ఆలయ మాజీ చైర్మన్ నాయినేని శ్రీనివాస్ రావు (తులసి రావు) కి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో గరుడ, హనుమాన్ విగ్రహమూర్తుల ప్రతిష్ఠాపన జరగడం అత్యంత ఆనందదాయకమని తెలిపారు.



అదే విధంగా పాంచన్హిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహాయజ్ఞ మహోత్సవంలో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఆలయ అభివృద్ధికి సనాతన ధర్మ పరిరక్షణకు వడ్డేపల్లి రాజేశ్వరరావు చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానిక భక్తులు ప్రశంసించారు.

# బడంగ్‌పేట్‌లో రామకృష్ణారెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రద్ధాంజలి.



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకుడు,స్థానిక అధ్యక్షుడు స్వర్గీయ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరణ వార్త తెలిసి మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రామకృష్ణారెడ్డి తల్లిదండ్రులు,సతీమణి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,వారికి ధైర్యం చెబుతూ సానుభూతి తెలిపారు. “రామకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను”అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.



**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 21,తెహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్**ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్‌తేదీ 18.04.2026 న సాయంత్రం సుమారు 6:00 గంటలకు, ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన జె. సాయి కుమార్ నుండి ఫిర్యాదు అందింది. అదే రోజు ఉదయం ఎస్ హెచ్ ఓ ఆదేశాల మేరకు, ఆయన మరియు సోలిపురం మహేందర్ బీ.సీ -1 పహారా విధుల్లో పాల్గొన్నారు. సుమారు 10:15 గంటల సమయంలో బి.వి.కే థియేటర్ వద్ద నుంచి ఎల్.బి.నగర్ ఎక్స్ రోడ్ సర్వీస్ రోడ్ వైపు వెళ్తుండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి (వయస్సు సుమారు 40ఉ45 సంవత్సరాలు) టైర్ షాప్ ముందు అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. వెంటనే ప్రైవేట్ అంబులెన్స్‌ను పిలిపించగా, సిబ్బంది పరిశీలించి ఆ వ్యక్తి మరణించినట్లు తెలిపారు. శరీరంపై ఎటువంటి గాయాలు కనిపించలేదు. ప్రాథమికంగా మరణానికి కారణం ఎండదెబ్బ లేదా ఆహార లోపం కావచ్చని అనుమానం. ఖచ్చితమైన మరణ కారణం పోస్టుమార్టం నివేదిక తర్వాత తెలియబడుతుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం మరియు గుర్తింపు కోసం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ సిద్ది రాజు.ఫోన్: 8712534745ఈ మృతదేహాన్ని గుర్తించడానికి ప్రజల సహకారం కోరుతున్నాము. ఎవరైనా సమాచారం ఉన్నవారు ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ 8712662351 లేదా పై అధికారిను సంప్రదించగలరు.

# కవితక్క కొత్త పార్టీకి మద్దతుగా ఇబ్రహీంపట్నంలో భారీ బైక్ ర్యాలీ ఉ సాగర్ హైవే మారుమోగింది.





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 21 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కవితక్క నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.వందకు పైగా బైక్‌లతో సాగర్ హైవేపై జరిగిన ఈ ర్యాలీ ప్రాంతాన్ని హోరెత్తించింది.తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఈనెల 25న మేడ్చల్ వేదికగా ప్రకటించనున్న కొత్త రాజకీయ పార్టీకి సంఘీభావంగా రంగారెడ్డి జిల్లాలో రాజకీయ చైతన్యం వెల్లువెత్తుతోంది.ఈ నేపథ్యంలో మంచిరెడ్డి విజయ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మాల్ గ్రామం నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు యువత, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ అమరుల ఆశయాల సాధనకే కవితక్క రాజకీయ ప్రయాణమని,రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా కొత్త రాజకీయ మార్పుకు నాంది పలకబోతున్నారని తెలిపారు.ఈనెల 25న మేడ్చల్‌లో జరగబోయే మహాసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ర్యాలీలో యువత నినాదాలతో సాగర్ హైవే మారుమోగగా,తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రమ్య గ్రౌండ్ లో కొర్రపాటి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 21** కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో కొర్రపాటి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీ జనార్ధన్, అరుణ్ కుమార్ గౌడ్, నందమూరి చైతన్య కృష్ణ, సుంకవల్లి వీరబాబు, అడుసుమల్లి శ్రీనివాసరావు, అప్పసని రాజేష్, అంకమ్మ రావు, రేవంత్, ఫణి, కొల్లి గోపి, రాకేష్, అనిల్, రాజా, రామ కృష్ణ, మురళి, కామేశ్వర రావు, తదితరులు 76 కేజీల కేక్ ని కట్ చేసి, సుమారు 2000 మందికి పైగా అన్న సమారాధన నిర్వహించారు.

manepally
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY
DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,55,290 | 10gms |
| 22 kt | ₹ | 1,42,350 | 10gms |
| SILVER | ₹ | 2,63,074.43 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888



# వ్యాపారం

## మీ మనీ డబుల్ గ్యారంటీ.. పోస్టాఫీసుల్లో సూపర్ స్కీమ్.. ఎవరైనా ఓపెన్ చేయొచ్చు..



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ కొనసాగుతోంది. ఈ పథకంలో పెట్టుబడి పెడితే బ్యాంక్ డిపాజిట్ల కంటే ఎక్కువ వడ్డీ సంపాదించవచ్చు. కేవలం పోస్టాఫీసుల్లో మాత్రమే దీనిని ఓపెన్ చేయవచ్చు. ఎలా తెరవాలి.. లాక్ ఇన్ పీరియడ్ ఏంటి అనే వివరాలు చూద్దాం.

కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను దేశ ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చింది. వీటికి కేంద్రం హామీ ఇస్తుండటంతో మీ డబ్బులకు రక్షణ కూడా ఉంటుంది. ప్రస్తుతం అనేక సేవింగ్స్ స్కీమ్ ఉండగా.. వీటిల్లో కోట్లాది మంది ప్రజలు పెట్టుబడులు పెడుతున్నారు. అలాంటి వాటిల్లో నేషనల్ సేవింగ్స్ స్కీమ్ ఒకటి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఏకంగా 7.7 శాతం అత్యధిక వడ్డీ లభిస్తోంది. ఈ పథకం గురించి పూర్తి వివరాలు చూద్దాం.కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను దేశ ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చింది. వీటికి కేంద్రం హామీ ఇస్తుండటంతో మీ డబ్బులకు రక్షణ కూడా ఉంటుంది. ప్రస్తుతం అనేక సేవింగ్స్ స్కీమ్ ఉండగా.. వీటిల్లో కోట్లాది మంది ప్రజలు పెట్టుబడులు పెడుతున్నారు. అలాంటి వాటిల్లో నేషనల్ సేవింగ్స్ స్కీమ్ ఒకటి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఏకంగా 7.7 శాతం అత్యధిక వడ్డీ లభిస్తోంది. ఈ పథకం గురించి పూర్తి వివరాలు చూద్దాం.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స్కీ. మీరు పోస్టాఫీసుల ద్వారా మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీసులకు వెళ్లి ఈ అకౌంట్ తెరవొచ్చు. కానీ మీకు పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉండాలి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఐదేళ్ల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే ఐదేళ్ల తర్వాత మాత్రమే మీ సొమ్మును తీసుకోవచ్చు.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అనేది కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స్కీ. మీరు పోస్టాఫీసుల ద్వారా మాత్రమే ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్టాఫీసులకు వెళ్లి ఈ అకౌంట్ తెరవొచ్చు. కానీ మీకు పోస్టాఫీసులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉండాలి. ఇందులో మీరు పొదుపు చేసుకునే డబ్బులకు ఐదేళ్ల లాక్ ఇన్ పీరియడ్ ఉంటుంది. అంటే ఐదేళ్ల తర్వాత మాత్రమే మీ సొమ్మును తీసుకోవచ్చు.ఈ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేట్లు ప్రతీ త్రైమాసికంలో కేంద్రం ఫిక్స్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు వడ్డీ రేట్లను 7.7 శాతంగా కేంద్ర ఆర్థికశాఖ నిర్ణయించింది. దీంతో బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కన్నా మీకు ఎక్కువ ఆదాయం ఇందులో లభిస్తుంది.

## రైళ్లల్లో దివ్యాంగులు, మహిళలకు కేటాయించిన ప్రత్యేక కోచ్‌లలో ఎవరెవరు ప్రయాణించవచ్చు..?



రైల్వే శాఖ దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ప్రత్యేక కోచ్‌లపై కఠిన నిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు నిబంధనలపై మరోసారి స్పష్టత ఇచ్చింది. ఇతర ప్రయాణికులు వీటిల్లో ప్రయాణిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. రైల్వేశాఖ నిబంధనలు ఏం చెబుతున్నాయో చూద్దాం.

×అంఱఋఅ ఝఱశ్రీఝఎం: రైళ్లల్లో దివ్యాంగులు, మహిళలకు కేటాయించిన ప్రత్యేక కోచ్‌లలో ఎవరెవరు ప్రయాణించవచ్చు..? దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేక కోచ్‌లకు సంబంధించి రైల్వే శాఖ మరోసారి నిబంధనలు జారీ చేసింది. ఈ ప్రత్యేక కోచ్‌లలో ఎవరెవరు ప్రయాణించవచ్చు..? ఎలాంటి నియమాలు ఉంటాయి..? వీటిల్లో ప్రయాణించాలంటే ఎలాంటి డాక్యుమెంట్స్ ఉండాలి..? టికెట్లు ఎలా బుక్ చేసుకోవాలి? అనే దానిపై స్పష్టతిస్తూ కీలక ప్రకటన జారీ చేసింది. దివ్యాంగులు, మహిళలకు కేటాయించే ఈ ప్రత్యేక బోగీల్లో ఇతర ప్రయాణికులు ఎక్కితే ఏం చేయాలనే దానిపై కూడా వివరణ ఇచ్చింది. ఇతర ప్రయాణికులు కూడా ఈ కోచ్‌ల్లోకి ప్రవేశించి కూర్చోవడం తరచుగా జరుగుతుంది. దీని వల్ల ప్రయాణికులు అసౌకర్యాన్ని గురవుతున్నారు. ఇంతకు దీనికి సంబంధించి రైల్వేశాఖ ఏం చెప్పిందనేది చూద్దాం.

**ఇవి తప్పనిసరిగా ఉండాల్సిందే..**

మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ట్రైన్ ముందు, వెనుక భాగంలో రిజర్వుడ్ ాూ=ఆ, ాూూ=ఆ కోచ్‌లు ఉంటాయి. వీటిని దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ కోచుల్లో ప్రవేశించాలంటే దివ్యాంగులు ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు ఉండాలి. ఇక టికెట్లపై రాయితీ సౌకర్యం ఉన్న దివ్యాంగులు కూడా వీటిల్లో ప్రయాణించవచ్చు. వికలాంగుల సాధికారిత శాఖ జారీ చేసి యూడీఐడీ కార్డు కలిగి ఉండాలి. ఇక రైల్వేశాఖ దివ్యాంగులకు అందించే రాయితీ సౌకర్యం వర్తించేవారు కూడా వీటిల్లో ప్రయాణించవచ్చు. అయితే కేవలం కార్డు ఉంటే సరిపోదు. తప్పనిసరిగా ముందుగానే టికెట్ తీసుకోవాలి. టికెట్ లేకపోతే ప్రయాణించడం వీలుకాదు.

**వేరేవారు ఎక్కితే..**

ఒకవేళ ఈ స్పెషల్ కోచుల్లో వేరేవారు ఎక్కితే ప్రయాణికులు ఫిర్యాదు చేయవచ్చు. వారిపై రైల్వే చట్టం 1989లోని వివిధ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఇతర ప్రయాణికులు వీటిల్లో ప్రయాణిస్తే రైల్వేశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. ఎవరికి కేటాయించిన కోచుల్లో వాళ్లు మాత్రమే ప్రయాణించాలని, ఇతర ప్రయాణికులకు అసౌకర్య కలిగిస్తే చర్యలు తీసుకుంటామని రైల్వేశాఖ హెచ్చరించింది.

# క్రీడలు

## సీఎస్‌కేకు భారీ షాక్.. ఐపీఎల్ 2026 నుంచి తోపు బ్యాటర్ ఔట్.. ఇక ఆడేది 2027లోనే..!



చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. గాయంతో ఓ కీలక ప్లేయర్ జట్టు నుంచి తప్పుకున్నాడు. ఈ క్రమంలో ఈ ప్లేయర్ల ఇప్పట్లో జట్టులోకి తిరిగి రావడం కష్టమని తెలుస్తోంది. ఈ మేరకు చెన్నై మేనేజ్మెంట్ కీలక ప్రకటన చేసింది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న యువ బ్యాటర్ ఆయుష్ మాత్ర గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ అధికారికంగా ధృవీకరించడంతో సీఎస్‌కే అభిమానులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. టోర్నీ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో ఇది జట్టుకు పెద్ద లోటుగా మారింది.

**గాయం ఎలా జరిగింది?**

ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆయుష్ మాత్రే బ్యాటింగ్ చేస్తుండగా కండరాల గాయానికి (హ్యామ్‌స్ట్రింగ్) గురయ్యాడు. క్రీజులో పరుగు తీస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిన ఆయుష్, నొప్పితో విలవిలలాడుతూ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ప్రాథమిక చికిత్స అనంతరం పరీక్షలు నిర్వహించిన వైద్యులు, గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేల్చారు.

**అధికారిక ప్రకటన విడుదల..**

చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తమ సామాజిక మాధ్యమ వేదిక ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. "ఆయుష్ మాత్రే ఎడమ కాలు కండరాల గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకుంటున్నాడు. అతను కోలుకోవడానికి కనీసం 6 నుంచి 12 వారాల సమయం పడుతుంది. ఈ క్లిష్ట సమయంలో అతనికి అండగా ఉంటాం, ఆయుష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని జట్టు యాజమాన్యం పేర్కొంది. ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్, సంజూ శామ్సన్ ఓపెనర్లుగా వస్తుండగా, మూడో స్థానంలో ఆయుష్ మాత్రే నమ్మదగ్గ ఆటగాడిగా ఎదిగాడు. కీలక సమయాల్లో ఇన్నింగ్స్‌ను నిర్మించడంలో అతను పోషించిన పాత్ర అమోఘం. ఇప్పుడు అతను అందుబాటులో లేకపోవడంతో, ఆ స్థానాన్ని భర్తీ చేసే సరైన ఆటగాడి కోసం కెప్టెన్, కోచింగ్ బృందం అన్వేషిస్తోంది. మిడిల్ ఆర్డర్‌లో అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై ఇప్పుడు అదనపు భారం పడనుంది.ఆయుష్ స్థానంలో కొత్త ఆటగాడిని తీసుకునే అవకాశంపై సీఎస్‌కే ఇంకా స్పష్టత ఇవ్వలేదు. రీహాబిలిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు మూడు నెలలు పట్టే అవకాశం ఉండటంతో, అతను వచ్చే దేశవాళీ సీజన్ నాటికి సిద్ధమవుతాడని భావిస్తున్నారు.

## అభిషేక్ బ్యాటుతో, మలింగ బంతితో.. ఉప్పల్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్..!



సొంతగడ్డపై వరసగా మూడో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(135 నాటౌట్) సుడిగాలి శతకంతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై మానసికంగా పైచేయి సాధించిన హైదరాబాద్.. ఇషాన్ మలింగ(4-32) విజృంభణతో ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై వరసగా మూడో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(135 నాటౌట్) సుడిగాలి శతకంతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై మానసికంగా పైచేయి సాధించిన హైదరాబాద్.. ఇషాన్ మలింగ(4-32) విజృంభణతో ఘన విజయం సాధించింది. పవర్ హిట్టర్లతో నిండిన ఢిల్లీలో నితీశ్ రానా(57) అర్ధ శకతంతో పోరాడినా.. మిడిలార్డర్ మెరవలేదు. ఆఖర్లో హర్ష్ దూబే(3-12) తిప్పేయగా 195కే ఢిల్లీ ఫలితంగా పరిమితమవ్వగా.. ఇషాన్ సేన హ్యాట్రిక్ విజయం, ఎనిమిది పాయింట్లతో ప్లే ఆఫ్స్ బరిలో నిలిచింది.ఐపీఎల్-19లో సన్‌రైజర్స్ హైదరాబాద్ హ్యాట్రిక్ విజయంతో సొంత ప్రేక్షకులను అలరించింది. ఉప్పల్ స్టేడియంలో ఓపెనర్ అభిషేక్ శర్మ (135 నాటౌట్) ఊచకోతతో భారీ స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్‌ను బౌలర్లు మళ్లీ నిలబెట్టారు. తొలి మ్యాచ్ ఆడుతున్న మధుశంక ఓపెనర్ పథుమ్ నిశాంక(8)ను ఔట్ చేసి బ్రేకిచ్చాడు. కానీ, నితీశ్ రానా(57), కేఎల్ రాహుల్(37) దూకుడుగా ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. స్పిన్నర్లు, పేసర్లను దీటుగా ఎదుర్కొన్న రానా బౌండరీలతో భయపెట్టాడు.శివాంగ్ ఓవర్లో రెచ్చిపోయిన అతడు అర్ధ శతకంతో ఆశలు రేపినా. ఇషాన్ మలింగ(4-34) ఢిల్లీకి 11వ ఓవర్లో షాకిచ్చాడు. వరస బంతుల్లో రానాను, సూపర్ డెలివరీతో డేవిడ్ మిల్లర్(0)ను బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హ్యాట్రిక్ బంతికి వికెట్ కాపాడుకున్న ట్రిస్టన్ స్టబ్స్(27).. సమీర్ రిజ్వీ()తో.. అప్పటికే అవసరమైన నెట్ రన్‌రేటు 15 దాటింది. రివర్స్ స్కూప్ షాట్లు ఆడుతూ బౌండరీలు సాధిస్తున్న స్టబ్స్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. దాంతో, ఐదో వికెట్‌కు 59 రన్స్ భాగస్వామ్యానికి తెరపడింది. 18 బంతుల్లో 66 రన్స్ అవసరమవ్వగా.. మలింగ ఓవర్లో అనికేత్ క్యాచ్‌తో ఇంప్యాక్ట్ సబ్ అశుతోష్ శర్మ(14) పెవిలియన్ చేరాడు. అక్షర్ పటేల్ (2)సైతం విఫలమవ్వగా సన్‌రైజర్స్ 47 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మ(135 నాటౌట్ : 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్సర్లు) శివాలెత్తిపోయాడు. ఆరంభం నుంచి వీరకొట్టుడు ఆటతోఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టిన ఈ చిచ్చరపిడుగు ఐపీఎల్‌లో రెండో శతకంతో మెరిశాడు. ట్రావిస్ హెడ్(37) విఫలమైనా జోరు చూపిన అభిషేక్.. తన మార్క్ విధ్వంసంతో చెడుగుడు ఆడుకున్నాడు.

# మెల్లగా మళ్లీ పాగా వేస్తోందే..



టాలీవుడ్లో ఒకప్పుడు బిజీయెస్ట్ హీరోయిన్లలో రాశి ఖన్నా ఒకరు. కథానాయికగా తొలి చిత్రం 'ఊహలు గుసగుసలాడే' చిత్రంలో క్యూట్ లుక్స్‌తో కట్టిపడేసిన ఈ ఢిల్లీ భామ.. ఆ తర్వాత బెంగాల్ టైగర్, తొలి ప్రేమ, ప్రతి రోజు పండగే.. ఇలా మిడ్ రేంజ్ సినిమాలతో మంచి ఊపు మీదే కనిపించింది. ఇదే ఊపులో తన కెరీర్ ఇంకో లెవెల్‌కు వెళ్తుందనుకుంటే.. వరుస ఫ్లాపులు ఆమెను వెనక్కి లాగేశాయి. వరల్డ్ ఫేమస్ లవర్, పక్కా కమర్షియల్, థ్యాంక్యూ.. ఇలా వరుసగా డిజాస్టర్లు పడడంతో రాశి కెరీర్ గాడి తప్పింది.థ్యాంక్యూ తర్వాత ఏడాది పాటు తెలుగులో రాశికి ఛాన్సులే లేవు. ఆ టైంలోనే ఆమె బాలీవుడ్, కోలీవుడ్ మీద దృష్టిపెట్టింది. నెమ్మదిగా తెలుగు చిత్రాలకు దూరం కావడంతో ఇక ఇక్కడ ఆమె కెరీర్ ముగిసినట్లే అనుకున్నారంతా. కానీ కొంచెం గ్యాప్ తర్వాత రాశి మళ్లీ తెలుగులో బిజీ అవుతోంది.ఆల్రెడీ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో ఓ కథానాయికగా నటిస్తోంది రాశి ఖన్నా. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. టిల్లు స్క్వేర్ తర్వాత సిద్ధు నుంచి రాబోతున్న సినిమా కావడంతో దీనికి మంచి హైప్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఇలాంటి సినిమాతో రీఎంట్రీ అంటే రాశికి ప్లస్సే. ఈ సినిమా చేస్తూనే ఇప్పుడు ఇంకో క్రేజీ ప్రాజెక్టులో అవకాశం దక్కించుకుంది రాశి. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్లో 'భీష్మ' తర్వాత రాబోతున్న 'రాబిన్ హుడ్'లో తాజాగా ఛాన్స్ అందుకుందట రాశి. ఈ చిత్రానికి ముందు రష్మిక మందన్నాను కథానాయికగా అనుకున్నారు. కానీ తర్వాత తన స్థానంలోకి శ్రీ లీల వచ్చింది. ఈ చిత్రంలో ఇంకో ప్రత్యేకమైన పాత్రలో రాశి నటిస్తోందన్నది తాజా సమాచారం. ఈ రెండు చిత్రాలు వర్కవుట్ అయితే రాశి మళ్లీ టాలీవుడ్లో బిజీ అవ్వడానికి ఛాన్సుంది.



# స్టార్ హీరోకి కుమార్తెగా శ్రుతిహాసన్!

సూపర్ స్టార్ రజనీకాంత్ 171వ చిత్రం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇదీ లోకేష్ మార్క్ చిత్రమని తెలుస్తోంది. ఇందులో సూపర్ స్టార్ గోల్డ్ స్మగ్లర్ గా కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రజనీ న్యూ లుక్ తోనే అంచనాలు స్కైని టచ్ చేస్తున్నాయి. లోకేష్ మార్క్ హీరోని హైలైట్ చేస్తూనే రజనీ ఇమేజ్ ని అంతకంతకు రెట్టింపు చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఇందులో రజనీకి హీరోయిన్ పాత్ర ఉంటుందా? ఉండదా? అన్నది సస్పెన్స్ . లోకేష్ సినిమాలంటే కంటెంట్ ఒక్కటే కింగ్ కాబట్టి హీరోయిన్ ఉన్నా? లేకపోయినా? పర్వాలేదు అన్న ధీమా అందరిలో ఉంది. బిగ్గెస్ట్ డిజాస్టర్ అయితే సూపర్ స్టార్ కుమార్తె రోల్ ఒకటి సినిమాలో కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఆ పాత్రం కోసం స్టార్ హీరోయిన్ శ్రుతి హాసన్ ని ఎంపిక చేసినట్లు ప్రచారం సాగుతోంది. సినిమాలో ఈ పాత్రకి అత్యంత ప్రాధాన్యం ఉందని..అందుకే ఆ పాత్రకు లోకేష్ శ్రుతిహాసన్ తీసుకుంటున్నట్లు గట్టిగానే వినిపిస్తుంది. అదే నిజమైతే శ్రుతిహాసన్ నటనలో కొత్త కోణంగా భావించొచ్చు. ఇప్పటికే హీరోయిన్ గా ఓవెలుగు వెలిగింది. అటుపై ఐటం భామగానూ నటించింది. అలాంటి ఆఫర్లకు కొదవుండదు. అయితే ఆ పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉండాలి. అప్పుడే శ్రుతి హాసన్ కన్విన్స్ అవ్వడానికి ఛాన్స్ ఉంటుంది. ఇటీవలే లోకేష్ తో కలిసి శ్రుతి హాసన్ ఓ మ్యూజిక్ వీడియోలో నటించిన సంగతి తెలిసిందే. అందులో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ వావ్ అనిపించింది. లోకేష్ తో ఇలాంటి వీడియో చేస్తుందన్న సంగతి రిలీజ్ అయ్యే వరకూ ఎవరికీ తెలియదు. చిన్న వార్త కూడా లీక్ అవ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఆ రకంగా అభిమానులకు ఇద్దరు మంచి సర్ ప్రైజ్ అందించారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి ర్యాపో కనిపిస్తుంది. తాజాగా లోకేష్ యూనివర్స్ లోకి శ్రుతిహాసన్ ని సిస్టర్ రోల్ తో ఎంట్రీ ఇప్పించాడు.

# అయ్యో శ్రీలీల.. మళ్లీనా?



టాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ టైమ్ లోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది యంగ్ బ్యూటీ శ్రీలీల. పెళ్లి సందడి మూవీతో కుర్రాళ్ల మనసులు దోచుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత రవితేజతో చేసిన ధమాకా మూవీ సూపర్ హిట్ కావడంతో వరుస ఆఫర్లు అందుకుంది. టాలీవుడ్ లో సెన్సేషన్ గా మారిపోయింది. కానీ కొద్దిరోజులుగా శ్రీలీలకు లక్ సరిగ్గా కలిసి రావడం లేదనే చెప్పాలి. గత ఏడాది నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు శ్రీలీల రాగా.. అందులో మూడు చిత్రాలు డిజాస్టర్లుగా మిగిలాయి. భగవంత్ కేసరి మాత్రమే హిట్ అయింది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం మూవీతో థియేటర్లలోకి వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ సినిమా.. మిక్స్ డ్ టాక్ అందుకుంది. దీంతో సినిమాలకు కొద్ది రోజులు బ్రేక్ ఇచ్చి స్టడీస్ పై ఫోకస్ పెట్టాలని ఫిక్స్ అయిందట శ్రీలీల. శ్రీలీల రిజెక్ట్ చేసిందని వార్తలు వచ్చాయి. కొన్ని నెలలుగా కొత్తగా ఒక్క సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు ఈ బ్యూటీ. ప్రస్తుతం ఆమె చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ మాత్రమే ఉంది. విజయ్ దేవరకొండ మూవీ నుంచి ఆమెనే తప్పుకుంది. అయితే యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీలనే హీరోయిన్ గా నటిస్తుందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఎక్స్ ట్రా ఆర్డినరీ సినిమా టైమ్ లో కూడా నితిన్.. శ్రీలీలతో మరో మూవీ చేస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు రాబిన్ హుడ్ నుంచి ఆమెను తప్పించినట్లు టాక్ వినిపిస్తోంది. శ్రీలీలను రాశీ ఖన్నాతో రీప్లేస్ చేసినట్లు తెలుస్తోంది. ముందు ఈ ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా రష్మిక మందన్న అనుకున్నారు. ఆమె తప్పుకోవడంతో శ్రీలీలను సెలెక్ట్ చేశారట. ఇప్పుడు ఈమెను తప్పించి రాశిని ఎంచుకున్నట్లు సమాచారం. కానీ కొందరు ఈ సినిమాలో హీరోయిన్ గా శ్రీలీల నటించనుందని, రాశి కీలక పాత్ర పోషిస్తుందని చెబుతున్నారు. దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన ఇస్తేనే అసలు విషయం తెలుస్తుంది. ఇప్పటికే రాశీ ఖన్నా, నితిన్ శ్రీనివాస కళ్యాణం మూవీలో నటించగా.. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. మరి రాబిన్ హుడ్ సినిమా విషయంలో వస్తున్న వార్తలు నిజమో కాదో తెలియాలంటే వేచి చూడాలి.



# హీరోయిన్లకు అయినా కన్ను కుట్టేలా



హీరోయిన్లకు అయినా కన్ను కుట్టే రూపం.. ఆ లుక్కు చూసారా? స్టార్ హీరో అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి ఒక టాప్ మోడల్ కి, అందమైన కథానాయికకు ఎంతమాత్రం తగ్గరని అభిమానులు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇలా డిజైనర్ లుక్ లో కనిపించడం స్నేహారెడ్డికి కొత్తేమీ కాదు. కానీ సెలబ్రిటీ వైఫ్స్ లో మోడలింగ్ లో సత్తా చాటే ట్యాలెంట్ తనకు ఉందని మరోసారి నిరూపిస్తూ ఈ కొత్త లుక్ లో కనిపించారు. గరిమగార్గ్ ఈ లుక్ కి స్టైలింగ్ చేసారు... రిమ్ జిమ్ డాడు ఔట్ ఫిట్‌కి రూపకర్త... అని స్నేహారెడ్డి సోషల్ మీడియాల్లో వెల్లడించారు. ప్రస్తుతం ఈ కొత్త లుక్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది. స్నేహా ఈ డిజైనర్ లుక్‌లో చాలా అందంగా ఉన్నారంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. లెదర్ తో డిజైన్ చేసిన బాటమ్.. డిజైనర్ టాప్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయంటూ ప్రశంసిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో మీరా రాజ్ పుత్ తర్వాత టాలీవుడ్‌లో అంతటి అందగత్తెగా స్నేహా వెలిగిపోతున్నారు..! అంటూ ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. బన్ని సరసన కథానాయికగా నటించేస్తుందేమో! అని కొందరు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. స్టార్ హీరో అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియాలో పాపులారిటీ సంపాదించుకున్నారు. పుష్ప ఘనవిజయం సాధించాక పుష్ప 2తో సంచలనాలకు తెరతీయబోతున్నాడు. ఈ చిత్రాన్ని సుకుమార్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే టీజర్ విడుదల చేయగా వైరల్ గా దూసుకెళ్లింది. తదుపరి ట్రైలర్ తో మరింత దూకుడు ప్రదర్శించాలని సుక్కూ ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

# క్లీ వేజ్ కంచె దాటింది బాబో

కంచె సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ అందాల ఆరబోత విషయంలో టాప్ స్టార్ అనడంలో సందేహం లేదు. కెరీర్ ఆరంభించి దశాబ్ద కాలం అవుతున్నా కూడా ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకోలేదు కానీ కేవలం తన అందాల ఫొటో షూట్స్ కారణంగా కెరీర్ లో కంటిన్యూ అవుతుంది. హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ యొక్క తాజా ఫొటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేజ్ షో తో ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోతకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. బాలకృష్ణ తో అఖండ సినిమాలో నటించి సక్సెస్ దక్కించుకున్నా కూడా ఆఫర్లు రావడం లేదు కానీ ఇలాంటి హాట్ ఫొటోలతో ఈ అమ్మడు మరిన్ని ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉంది.ప్రగ్యా జైస్వాల్ యొక్క అందాల ఆరబోత గతంలో చాలా సార్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయినా కూడా ఈసారి కొత్తగా అన్నట్లుగా అభిమానులు తెగ చూస్తూ షేర్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రగ్యా అందానికి ఫిదా అవ్వకుండా ఉండలేమంటున్నారు. అందాల విందు విషయంలో ప్రగ్యా జైస్వాల్ ముందు వరుసలో ఉంటుంది. ఆమె అందం ఎంతటి వారినైనా మంత్రముగ్ధులను చేయాల్సిందే. అందంతో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం. ఇంతటి ముద్దుగుమ్మను ఫిల్మ్ మేకర్స్ ఎందుకు పట్టించుకోవడం లేదో అంటూ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com